
నిత్య గాయాల నది
బెజ్జారపు రవీందర్

# నిత్య గాయాల నది

బెజ్జారపు రవీందర్

పాలపిట్ట-బుక్స్
హైదరాబాద్

# NITYA GAYALA NADI

(a collection of short stories)

BY BEJJARAPU RAVINDER

© Writer

Cover Design : AKBAR

First Edition : May 2013

For Copies : Bejjarapu Ravinder
2-1-5/14/D2,
Surabhi Colony
Amarnagar
PEDDAPALLI- 505 172
Cell: 94910 46104
Email: bejjarapuravinder@gmail.com

Palapitta Books
# 16-11-20/6/1/1
403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet
Hyderabad - 500 036
Phone: 040-2767 8430
palapittabooks@gmail.com

Printed at : Charita Impressions
Azamabad
Hyderabad
Ph.040-2767 8411

Price : ₹ 60

# కథాక్రమం

1. నిత్య గాయాల నది ........................................ 05
2. గోగుపూల పాట ........................................ 15
3. ఒంటికాలి శివుడు ........................................ 22
4. కొత్త రంగులద్దుకున్న కల ........................................ 31
5. జలగలు ........................................ 38
6. కలిసుందాం రా ........................................ 50
7. రాజవ్వ ........................................ 56
8. చరణం జారిపోయాక ........................................ 66
9. మూడు తొవ్వలు ........................................ 76
10. పరాయి గ్రహం ........................................ 86
11. పోరుతల్లి ........................................ 99

# నిత్య గాయాల నది

సాయంకాలమయింది. చీకట్లు ముసురుకుంటున్నాయి. ఆకాశపు కాషాయ వస్త్రం మాసిపోతోంది. నింగి బ్లాటింగ్ పేపర్‌పైన జరజరా పాకుతూ వస్తున్న నల్లటి సిరలా ఉంది చీకటి. ఏ రిక్రియేషనులేని కిక్కిరిసిన చిన్న పట్టణాల్లో రైల్వేస్టేషనే గొప్ప రిలాక్సింగ్ పాయింట్! చాలా సాయంకాలాలు చీకటి పడ్డాక మా పెద్దపెల్లి రైల్వేస్టేషన్‌లో ఒంటరి సిమెంట్ బెంచీపై కూర్చుంటాను. అల్లసాని పెద్దన వర్ణించిన అందమైన సాయంత్రాల్ని ఆస్వాదించేది ఇక్కడే. ఏకాంతంలో గొప్ప సమూహాన్ని జాతరలాంటి జనం మధ్య ఏకాంతాన్ని అనుభూతి చెందేది ఇక్కడే!

కాని గత కొద్దిరోజులుగా నా సమస్త ఆలోచనల్ని ఆక్రమించుకుంటుందామె. దాదాపు ప్రతిరోజు వస్తోంది. నాలాగే ఒంటరిగా, దూరంగా కూర్చుంటుంది.

ఆమె పట్ల పట్టరాని కుతూహలం, ఆకర్షణ ఏర్పడ్డాయి నాలో. రోజుకొక రకంగా కనిపిస్తుంది. ఒక్కోసారి ఆమె వేల సంవత్సరాల అనుభవంతో పండిన వృద్ధురాలిగా అనిపిస్తుంది. మరోసారి ముసలితనపు జాడలేని నూత్న జవ్వనిలాగా కనిపిస్తుంది. అసలు ఎవరీమె?

ఆమెలో ఎన్ని ద్వంద్వాలున్నా, వైరుధ్యాలున్నా ఆమెలో గొప్ప ఆకర్షణ ఉంది. అది మాత్రం నిజం. ఎన్నో ఏళ్ళ పరిచయం, ఆత్మీయత మామధ్య ఉన్నట్లు అనుభూతి చెందుతాను. ఆమెను చూసినప్పుడల్లా తొలకరి స్పర్శకు మురిసిన మట్టి తొలి పరిమళం నన్ను అలుముకుంటుంది.

ఆసక్తిని చంపుకోలేక, ఒకరోజు ఆమె కూర్చున్న చోటుకు వెళ్ళాను. నా ఉనికి గమనించి తలపైకెత్తి ఏమిటన్నట్లు చూసింది.

"మీరెవరో తెలుసుకోవచ్చా?" అంటూ వినయంగా అడిగాను.

"నేనా....?" అంటూ నవ్వింది. అంతలోనే ఆమె ముఖం గంభీరంగా మారిపోయింది.

"నువ్వు నన్ను పోల్చుకోలేవు. నేను నిత్యం కుబుసం విడిచే మహాసర్పాన్ని, నేను అంటార్కిటికా ఖండాన్ని కాదు. ఆరు్రుతువుల అందమైన భూమిని, నడినెత్తిన సూరీడున్న నిత్య మధ్యాహ్నాన్ని!" అంటూ దాదాపు అరుస్తున్నట్లు చెప్పింది.

ఆమె కంఠంలోని తీవ్రతకు వణికి పోయాను. తిరిగి తన వాగ్ప్రవాహాన్ని ఇలా కొనసాగించింది.

"...పదితలల మనిషిన్నేను. రావణున్ని కాదు. రావణుడు నా ముఖాల్లో ఒక ముఖం మాత్రమే. అడవులకు నెత్తురు పులిమిన సమ్మక్క సారలమ్మను, చారెడు భూమికోసం పోరు సలిపి గెలిచిన చాకలి అయిలమ్మను, సాంస్కృతిక శిలాజాల్లోంచి దేవుళ్ళను వడగట్టిన కోశాంబిని, అలాగనీ ఎథీస్ట్‌ను కాను, వేదాల్ని ఆరాధించే దాశరథి రంగాచార్యను, జోడెఘాట్‌లో నిద్రిస్తున్న కొమురం భీమును, తెగిన అవయవాల్ని తిరిగి అతికించుకున్న శంబూకున్ని, పెదబొంకూరులో బయటపడిన కుండపెంకుని, మరీ నన్ను రాతియుగం మనిషిననుకునేవు–నేను... చిప్స్ స్పందనల కంప్యూటర్‌ని.. హైటెక్‌సిటీని... అయితే మిత్రమా, నా ఆధార ముఖం మాత్రం నాకే తెలియదు. అది వట్టి బ్లాంక్ ముఖం. అలాగనీ ప్రతి దృశ్యాన్నీ ప్రతిబింబించే ప్లెయిన్ అద్దం కాదు. అది వట్టి బ్లాంక్ అంతే!" ఆయాస పడుతూ ఆగిందామె.

ఆమె మెటఫర్‌లకు కొట్టుకుపోతూ అస్తిత్వాన్ని మరిచి పోయి వింటున్న నాకు తెరిపి దొరికినట్లయింది.

ఆమె వైపు పరీక్షగా చూశాను. పదితలలు లేవు! చిన్న కళ్ళు, చామనఛాయ ముఖం...జిమ్‌లలో కాకుండా కాయకష్టంతో గట్టిపడ్డ పొందికైన శరీరం... అంతకు మించి చెప్పుకోదగిన విశేషమేమి లేదు. కాని ఆ చిన్న కళ్ళలో మహాస్వప్నా లున్నట్లనిపించాయి.

"అది సరేగానీ, నీ సంగతేమిటి?" తిరిగి ప్రశ్నించిందామె.

నవ్వొచ్చింది.

"నాలో అంతమంది లేరు. నాపేరు రవి. నాలో నేను మాత్రమే ఉన్నాను" అంటూ నవ్వాను.

నా నవ్వును చూసి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిందామె.

"ఛీ... ఒక్క నువ్వేనా? ఏకవచనం గాళ్ళంటే అసహ్యం నాకు" అందామె చీత్కారంగా.

నవ్వు నా ముఖం నుండి ఆవిరైపోయింది. ఆమె దురుసు మాటలకు నొచ్చుకున్నాను. కాని ఆమె మాటల్లో ఏదో అవ్యక్త ఆకర్షణ ఉంది. డెప్త్ ఉంది. ఇంత మాట పడి కూడా ఆమె వివరాలు తెలుసుకోలేకపోయాను. ఆమె కనిపించిన ప్రతిసారి ఆమెనే పరిశీలిస్తూ ఉండడం అలవాటయ్యింది. ఆమె రాని రోజు వెలితిగా అనిపించేది.

చాలాసార్లు ఏదో ఒక పుస్తకం చదువుతూ కూర్చునేది. లేదా ఎవరో ఆప్తుల కోసం ఎదురు చూస్తున్నట్లు ప్లాట్‌ఫాంపై ఆత్రుతగా అటూఇటూ తిరిగేది. కానీ ఆమె ఎన్నడూ ఎవరితో మాట్లాడగా చూడలేదు.

అసలు రైల్వేస్టేషన్‌లోని జనం ఆమె ముందునుండి వెళుతూ కూడా ఆమెను గమనించకుండానే వెళ్ళిపోయేవారు. ఒక్కోసారి అనుమానం వేసేది– బహుశా ఆమె నా ఒక్కడికే కనిపిస్తోందేమో అని!

ఒకరోజు ఓ వింత దృశ్యం నన్నాకర్షించింది. ఒక్కో చేత్తో ఒక్కో పుస్తకం పట్టుకుని ఏకకాలంలో రెండింటిని చదువుతూ ఆమె కనిపించింది. తెగ ఆశ్చర్యపోయాను. ధైర్యం చేసి మెల్లగా ఆమెను సమీపించాను.

"రెండు పుస్తకాల్ని ఒకేసారి చదువుతున్నట్లున్నారే?" అంటూ జోక్ చేశాను.

కాని ఆమె నవ్వలేదు. నావైపు సీరియస్‌గా చూసింది.

"అవును. నాకు బైనరీ విజన్ ఉంది. రెండు పుస్తకాల్ని ఏకకాలంలో చదవగలను... ఒక్కో కంటితో ఒక్కో పుస్తకం!" అంది.

తమాషాకు అలా అంటుందేమో అనుకున్నాను. కాని ఎప్పటిలాగే ఆమె ముఖంలో నిజాయితీతో కూడిన గాంభీర్యం కనిపించింది. అనాదికాలం నాటి దండకారణ్యంలోని ఋషులు, అసురుల ఆత్మలు నా చుట్టూ నృత్యం చేస్తున్నట్లనిపించింది.

ఆ వాతావరణం భయం వేసింది.

ఎందుకో చెప్పలేనుగానీ, అకస్మాత్తుగా ఆమె పోతపోసిన మా ఊరిలా అనిపించింది. ఈ భావన రాగానే ఆమె పట్ల అవ్యాజ్యమైన ప్రేమ కలిగింది.

ఎవరీమె? నాకన్నా చిన్నదా, పెద్దదా... నా స్నేహితురాలా, బంధువా? ప్రేయసా, తల్లా?... ఇవేవి కాదు అనుకున్నాను. బహుశా అన్నీ కలిపితే ఈమేనేమో!

"ఏమిటా పుస్తకాలు?" అంటూ అడిగాను. రవు చేపముల్లు గుండెకాయల దిగేసినట్లు ఏదోమాట అంటుందని... వినడానికి సిద్ధమయ్యాను.

కాని నాప్రశ్న ఆమెకు చిరాకును కలిగించలేదు. పైగా నచ్చినట్లుంది. ప్రశాంతమైన స్వరంతో జవాబిచ్చింది.

"ఈ పుస్తకాలా?... ఒకటి దాస్‌కాపిటల్... రెండోది పోతన భాగవతం!" అందామె

వాటి పేర్లు చెపుతున్నపుడు ఆమె గొంతులోని తన్మయత్వాన్ని గమనించాను.

నా ఆశ్చర్యానికి అంతేలేదు. ఆమెకు బైనరీ విజన్ ఉంటే ఉండొచ్చు గాక, ఏక కాలంలో రెండు పుస్తకాల్నీ చదివే సామర్థ్యం ఉండనీ... కాని పొంతన లేని మార్క్స్‌ను, పోతనను ఎలా చదువగలుగుతోంది?

నా ఆశ్చర్యాల్ని, సందిగ్ధాల్ని పట్టించుకోకుండా ....

"ఇవి కావాలా నీకు?... చదువుతావా?..." అంటూ అడిగింది.

నేను సమాధానం ఇవ్వకముందే నా చేతుల్లో దాస్‌కాపిటల్ పడేసి చక్కా వెళ్ళిపోయింది.

నేనూ, దాస్‌కాపిటల్ మాత్రమే మిగిలామక్కడ!

***

దాస్‌కాపిటల్‌ను చదవడం ప్రారంభించాను. అందులోని పదాలు, వాక్యాలు అర్థమవుతున్నకొద్దీ, అక్షరాలు నేలజారడం ప్రారంభమయ్యాయి. కొద్దిసేపటి తరువాత అవి మనుషులుగా మొలకెత్తడం గమనించాను. క్రమంగా ఎదిగి... ఎదిగిన మనుషులు సమూహాలు, సమూహాలుగా గది తలుపులు తెరుచుకొని జనంలో కలవడం మొదలు పెట్టారు. భయంవేసి పుస్తకం చదవడం ఆపాను.

కాని ఆమెలో ఉన్నటువంటి ఆకర్షణే ఆ పుస్తకంలోనూ ఉంది. ఆమెలోని మార్మికతే పుస్తకంలోను ఉంది.

పుస్తకాన్ని వాపసు చేద్దామని ఆమెకోసం వెతికాను కనిపించలేదు. ఆమె కనిపించకుండా ఉన్న కొద్ది నాలో ఆరాటం ఎక్కువయింది. పుస్తకాన్ని చేతిలో పట్టుకొని తిరిగే ప్రతిసారి, ఒక గొప్ప జనసమూహాన్ని వెంటేసుకొని తిరుగు తున్నట్లుగా ఊపిరాడేది కాదు.

ఎట్టకేలకు ఒకరోజు కనిపించింది. పరిగెత్తుతూ ఆమె వద్దకు వెళ్ళాను. పుస్తకాన్ని ఆమె చేతిలో పెట్టాను. ఒకసారి ఆప్యాయంగా దాన్ని నిమిరి తెరిచి చూసింది. పట్టరాని సంతోషం ఆమె కళ్ళల్లో కనిపించింది.

"అదీ!... నువ్విపుడు నాకు నచ్చావు. అక్షరాల్ని మనుష్యులుగా మార్చే

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=2235](http://kinige.com/kbook.php?id=2235)**

* * *